## క్లుప్తంగా

### జనసేనకు రాంబిల్లి మండల ఉపాధ్యక్షుడు రాజీనామా

ఉరిటి నానాజీ

రాంబిల్లి: జనసేన పార్టీ రాంబిల్లి మండల ఉపాధ్యక్షుడు ఉరిటి నానాజీ తన పార్టీ పదవులు, ప్రాథమిక సభ్యత్వానికి శుక్రవారం రాజీనామా చేశారు. అప్పారాయుడుపాలెం పంచాయతీ శివారు భోగాపురం గ్రామానికి చెందిన నానాజీ జనసేన యలమంచిలి కోర్ కమిటీ సభ్యుడిగా, రాంబిల్లి పీఏసీఎస్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. పంచదార్ల అక్రమ గ్రావెల్ తవ్వకాలపై కలెక్టర్‌కు తాను ఫిర్యాదు చేయడం, నో మైనింగ్ జోన్‌గా ప్రక టించడం వంటి ఘటనలతో తనపై వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఏళ్ల తరబడి కష్టపడిన వారిని స్థానిక ఎమ్మెల్యే పక్కన పెడుతున్నారని ఆరోపించారు. జనసేన కోసం పనిచేసి తీరా అధికారంలోకి వచ్చాక అవమానాల బారిన పడటం తనను కలచివేయడంతో పార్టీకి రాజీనామా చేసినట్టు నానాజీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### జాతీయ స్థాయి వుషు పోటీలకు మాధవి ఎంపిక

మాధవిని అభినందిస్తున్న అధికారులు ఏపీసీ శ్రీరాములు, జీసీడీవో జెమీమా

స్వర్ణ పతకంతో విద్యార్థిని హరిణి

అచ్యుతాపురం రూరల్ : నెల్లూరు జిల్లా బుచ్చిరాజుపాలెంలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వుషు పోటీల్లో అచ్యుతాపురం కేజీబీవీకి చెందిన 9వ తరగతి విద్యార్థిని వాసుపల్లి మాధవి స్వర్ణ పతకం సాధించారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆమెను జిల్లా అదనపు పథక సమన్వయకర్త శ్రీరాములు, జీసీడీవో జెమిమా అభినందించారు.

**వుషు పోటీల్లో స్వర్ణ పతకం**

నర్సీపట్నం: నెల్లూరు జిల్లాలో అండర్ – 17 బాలికల విభాగం వుషు పోటీల్లో విద్యార్థిని సకిరెడ్డి హరిణి 60 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని హరిణి, పీడీ వెంకటలక్ష్మిని హెచ్ఎం మాధవి, ఉపాధ్యాయులు అభినందించారు.

### రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక


క్రీడాకారులను అభినందిస్తున్న కర్స్‌పాండెంట్ రెడ్డి గణేష్, ప్రిన్సిపల్ ప్రసన్న

అచ్యుతాపురం రూరల్ : అచ్యుతాపురం కైట్స్ విద్యా విహార్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై నట్లు కరస్పాండెంట్ రెడ్డి గణేష్ శుక్రవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో ఈనెల 11 నుంచి 13 వరకూ జరిగే అండర్–17 రగ్బీ పోటీలకు తొమ్మిదో తరగతి చదువుతున్న గిరీష్, ఖుష్వంత్ ఎంపికయ్యారు. 36వ సీనియర్ సెపక్ తక్రా పోటీలకు అవినాష్, సిద్ధు ఎంపికయ్యారు.

# నర్సీపట్నం ప్రజలకు కూటమి బాకీ రూ.990 కోట్లు

- చెల్లించకపోతే బుద్ధి చెప్పడం ఖాయం
- సూపర్ సిక్స్ పథకాల పేరిట మోసం
- మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

పార్టీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండున్నరేళ్లు.. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా సూపర్ సిక్స్ పేరిట ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అధికారంలోకి వచ్చి 28 నెలలు కావస్తున్నా, ఇప్పటి వరకు వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీల మేరకు నియోజక వర్గ ప్రజలకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.990 కోట్లు బాకీ పడ్డారన్నారు. దీనికి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణమని ఆశ చూపి 16 కేటగిరీల బస్సులు ఉండగా, కేవలం 5 కేటగిరీలకే అవకాశం కల్పించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు 6 ఇవ్వాల్సి ఉండగా, ఒక్కటి మాత్రమే ఇచ్చారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేల చొప్పున 28 నెలలకు ఒక్కొక్క నిరుద్యోగికి రూ.84 వేలు బాకీ పడ్డారు. నియోజకవర్గంలో 10 వేల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 59 ఏళ్లు ఉన్న మహిళలకు నెలకు రూ.15 వేల చొప్పున 28 నెలలకు ఒక్కొక్కరికి రూ.42 వేలు బాకీ పడ్డారు. 87 వేల మంది మహిళలకు రూ.367.60 కోట్లు బాకీ పడ్డారు. 50 ఏళ్లకే పింఛన్ నెలకు రూ.4 వేల చొప్పున 28 నెలల్లో ఒక్కొక్కరికి రూ.1.12 కోట్లు కాగా, అర్హులైన 27,500 మందికి గాను రూ.308 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో సంబంధం లేకుండా అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, మొదటి ఏడాది ఇవ్వాల్సిన రూ.70 కోట్లు, రెండో ఏడాది బకాయిలు రూ.21 కోట్లు కలిపి నియోజకవర్గంలో 35 వేల మంది రైతులకు రూ.91 కోట్లు బాకీ పడ్డారన్నారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల కింద ప్రజలకు రూ.990 కోట్లు బాకీ పడిందన్నారు.

**గత పాలనలో రెండేళ్లలో రూ.341 కోట్లు**

గత వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్సార్ ఆసరా ద్వారా 5,228 గ్రూపులకు చెందిన 58,970 మంది మహిళలకు రూ.80 కోట్లుకు పైగా రుణమాఫీ, చేయూత అందించామని మాజీ ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. సున్నా వడ్డీ మొదటి ఏడాది రూ.4.5 కోట్లు, రెండో ఏడాది రూ.5.5 కోట్లు కలిపి మొత్త రూ.10 కోట్లు జమ చేశాం. వైఎస్సార్ చేయూత 45 నుంచి 60 ఏళ్ల మహిళలకు మొదటి విడద రూ.27 కోట్లు, రెండో విడత రూ. 31 కోట్లు కలిపి మొత్తం రూ.58 కోట్లు అందజేశామని గుర్తు చేశారు. జగనన్న అమ్మ ఒడి ద్వారా మొదటి విడత రూ.45 కోట్లు, రెండో ఏడాది రూ.48 కోట్లు కలిపి మొత్తం రూ.93.5 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశాం. గత వైఎస్సార్‌సీపీ కేవలం రెండేళ్ల పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.341 కోట్లు నేరుగా అందించామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు బాకీ ఉన్న రూ.990 కోట్లు చెల్లించకపోతే ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసిపాత్రుడు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, నాలుగు మండలాల అధ్యక్షులు నాగేశ్వరరావు, చిటికెల రమణ, పాణిశాంతరామ్, శానాపతి వెంకటరత్నం, మాజీ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మాజీ ఎంపీపీ రుత్తల సత్యనారాయణ పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం

**రీజినల్ ఫైర్ ఆఫీసర్**

మాట్లాడుతున్న రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి

సీతంపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జోనల్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం విశాఖలో జోన్–1 ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయి సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఎల్ స్క్వేర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రీజినల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, తన పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయడమే జోనల్ సమావేశాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఉద్యోగుల విభజన నేపథ్యంలో సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాతపూర్వకంగా సేకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. శాఖలోని రెండు క్యాడర్ల మధ్య ప్రమోషన్ చానల్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త సర్వీస్ రూల్స్ రూపొందించాలన్న న్యాయస్థాన ఆదేశాల మేరకు కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఫైర్ సర్వీసుల ఆధునికీకరణకు ప్రభుత్వం సహకరిస్తుండటం శుభ పరిణామమని తెలిపారు.అనంతరం ఉద్యోగుల సమస్యలపై రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి సత్యనారాయణ, విజయనగరం జిల్లా అగ్నిమాపక అధికారి సాయి రాజేష్, పార్వతీపురం మన్యం జిల్లా అగ్నిమాపక అధికారి సింహాచలం, పెదగంట్యాడ, విశాఖపట్నం–1 స్టేషన్ల సహాయ జిల్లా అగ్నిమాపక అధికారులు గోపీకృష్ణ, వరప్రసాద్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి పి.వి. సత్యనారాయణ, నాయకులు డి.ఎల్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎ.కోడూరు విద్యార్థులు

రగ్బీ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో శేఖర్

కె.కోటపాడు: మండలంలోని ఎ.కోడూరు పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్–14 జిల్లా స్థాయి రగ్బీ పోటీలు ఈ నెల 7న భీమునిపట్నంలో జరిగాయి. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అమల అజేయన్, గుంపాన గంగరాజు మంచి ప్రతిభ చూపారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల 9, 10 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీల్లో పాల్గొనున్నారు. ఈ నెల 8న గోవాడలో అండర్–17 రగ్బీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన వి.సాధ్విక్, టి.వైష్ణవి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో కాకినాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరిద్దరూ పాల్గొనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్లు కె. చిట్టిప్రసాద్, ఆర్.తమ్మునాయుడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఎంఈవో ఎ.శేఖర్, పీడీలు, ఉపాధ్యాయులు బొడ్డు శివప్రసాద్, సూర్రెడ్డి బాబూరావు, పీఎంసీ కమిటీ చైర్మన్ డి.రమేష్ అభినందించారు.

## మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు


న్యాయ విజ్ఞాన సదస్సులో 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరినారాయణ

కె.కోటపాడు: మహిళలు, విద్యార్థినులపై వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి హరినారాయణ హెచ్చరించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఎ.కోడూరులో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్న చిన్న తగాదాలకు కోర్టులను ఆశ్రయించి సమయం, డబ్బు వృథా చేసుకోవద్దని సూచించారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. వ్యసనాలకు బానిసలైతే జీవితం చెడు మార్గంలో పయనిస్తుందని హెచ్చరించారు. కె.కోటపాడు సీఐ కిలపర్తి కృష్ణ మాట్లాడుతూ యువత మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాల దిశగా పయనించాలని సూచించారు. న్యాయవాదులు డి.శివప్రసాద్, ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు

యువజన ఉత్సవాల్లో నృత్యాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

తుమ్మపాల: యువతలోని సృజనాత్మకతను వెలికి తీసి, వారి ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎం.వినోద్ బాబు తెలిపారు. యువజన సర్వీసుల శాఖ, సెట్విస్ ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లి మండలం రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎం.వినోద్‌బాబు, జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ మహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఐవీవీఎస్ శ్రీనివాసరావు, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.రమ్యజ్యోతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. యువజనోత్సవాల్లో భాగంగా జానపద గేయాలు, జానపద నృత్యాలు, నుక్కడ్ నాటక్, పెయింటింగ్, కవిత్వం తదితర ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. యువత తమలోని నైపుణ్యాలను గుర్తించి, వివిధ రంగాల్లో రాణించేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## 'సంపర్క్'తో పోలీసుల సమస్యల పరిష్కారం

అనకాపల్లి: పోలీసు సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ సమస్యల పరిష్కారానికి ఎస్పీ సంపర్క్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఎస్పీ ఎల్.మోహన్ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు సిబ్బంది ఫోన్ ద్వారా తమ సమస్యలను వివరించారు. మొత్తం 12 మంది సిబ్బంది వ్యక్తిగత, కుటుంబ సమస్యలు, బదిలీలు, సెలవులకు సంబంధించిన అంశాలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 9346912011 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. కార్యాలయ సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య పాల్గొన్నారు.

## బైక్ దొంగల ముఠా అరెస్టు

చోడవరం: మోటారు సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాకు చెందిన నలుగురిని అరెస్టు చేసి, ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అనకాపల్లి డీఎస్పీ పీవీవీ నరసింహారావు తెలిపారు. చోడవరంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అనకాపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, గుంటూరు, ఏలూరు జిల్లాల్లో ఈ ముఠా సభ్యులు బైక్‌లను దొంగిలించినట్లు గుర్తించామన్నారు. చోడవరానికి చెందిన భీశెట్టి కార్తీక్ ముఠాకు నాయకత్వం వహిస్తున్నట్లు తెలిపారు. వ్యసనాలకు, విలాసాలకు అలవాటుపడిన కొందరు యువకుల సహకారంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. చోడవరం మండలం వెంకన్నపాలెం జంక్షన్ వద్ద బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న భీశెట్టి కార్తీక్‌తోపాటు కె.కోటపాడు మండలం చౌడువాడకు చెందిన కొండపల్లి సూర్య, మాత, విశాఖపట్నం నాయుడుతోటకు చెందిన ముమ్మిశెట్టి కార్తీక్‌లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. వారి నుంచి ఆరు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో ఆరు బైక్‌లకు సంబంధించిన వివరాలను సేకరించామని, వాటిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఠా సభ్యులను పట్టుకోవడంలో కృషి చేసిన చోడవరం ఎస్ఐ నాగకార్తీక్, పోలీసు సిబ్బంది సోమశేఖర్, శ్రీనులను డీఎస్పీ అభినందించారు. సమావేశంలో చోడవరం సీఐ అప్పలరాజు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న కారు

**భార్యాభర్తలకు గాయాలు**

చెట్టును ఢీకొట్టిన కారు

నుజ్జునుజ్జు అయిన స్కూటీ

మాకవరపాలెం: కారు ఢీకొని భార్యాభర్తలకు గాయాలయ్యాయి. గొలుగొండకు చెందిన బంగారు బాలకృష్ణ, గంగాభవానీ స్కూటీపై శుక్రవారం కశింకోట మండలం తాళ్లపాలెంలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న తమ కుమార్తెను దసరా సెలవులకు తీసుకువచ్చేందుకు బయలుదేరారు. మండలంలోని సర్పానది వంతెన సమీపంలోకి వచ్చేసరికి నర్సీపట్నం వెళ్తున్న కారు మొదట స్కూటీని ఢీకొని ఆపై రోడ్డ పక్కన చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బాలకృష్ణకు స్వల్ప గాయాలు కాగా, భార్య గంగాభవానీకి కుడికాలు విరిగిపోయింది. వీరిని ప్రాథమిక చికిత్సల అనంతరం 108లో నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. కారులోని ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవడంతో అందులో ఉన్న ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. స్కూటీ నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు నుంచి జారిపడి విద్యార్థినికి గాయాలు


గాయపడిన విద్యార్థిని

యలమంచిలి రూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌లో శుక్రవారం సాయంత్రం రద్దీగా ఉన్న పల్లెవెలుగు బస్సు నుంచి ఓ విద్యార్థిని జారిపడి గాయపడింది. అనకాపల్లి నుంచి పాయకరావుపేట వెళ్తున్న అనకాపల్లి డిపోకు చెందిన బస్సు నుంచి జారిపడిన విద్యార్థినిని యలమంచిలి మండలం పులపర్తికి చెందిన కె.స్వాతిగా తోటి విద్యార్థులు గుర్తించారు. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు విడిచిపెట్టే సమయంలో వందలాది మంది విద్యార్థులు ఇళ్లకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి ఉంటున్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు లేకపోవడంతో కొందరు విద్యార్థులు ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి అదనపు బస్సులు నడపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బుల్లిరాజు (ఫైల్)

తొండంగి: బెండపూడి హైవేపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. తొండంగి ఎస్ఐ జగన్మోహన్‌రావు కథనం ప్రకారం.. నాతవరం గ్రామానికి చెందిన తాపీమేస్త్రి నందిక గోవిందుకు సంతోష్‌కుమార్, బుల్లిరాజు(20) కుమారులు ఉన్నారు. సంతోష్‌కుమార్ డ్రైవర్‌గా, బుల్లిరాజు తాపీమేస్త్రిగా పనిచేస్తున్నారు. డ్రిల్లింగ్ మెషీన్ కొనుగోలు చేసేందుకు శుక్రవారం ఉదయం నాతవరంలో అన్నయ్య బైక్ తీసుకుని బుల్లిరాజు రాజమహేంద్రవరం బయలుదేరాడు. ఈ నేపథ్యంలో బెండపూడి హైవే వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో బుల్లిరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ పరిశీలించారు.


**LIC HFL** LIC HOUSING FINANCE LTD

**LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎనెక్స్ భవనం, తిక్కన్న రోడ్డు, విశాఖపట్నం-530004. ఫోన్ : 0891-2746480.

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేసిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆర్థిక ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారములను అమలు చేయుటకు రూల్ 3 ని చదవండి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించమని క్రింది ఋణగ్రహీతలు / తనఖాదారులకు డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున ఋణగ్రహీతలు / తనఖాదారులు తెలియజేసిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున క్రింది సంతకందారుడు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అవదించబడిన అధికారాలను ఉపయోగించి ఈ క్రింది ఆస్తిని లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్నారు.

1) ఋణగ్రహీత పేరు: శ్రీ అనసూరి బాబ్జీ మరియు శ్రీమతి అనసూరి జ్యోతి, లోన్ ఖాతా నెం : 711700009856 & 711700009957, ఏరియా ఆఫీస్ : గాజువాక

స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, సబ్బవరం SRO, పాయకరావుపేట మండలం, పాల్తేరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ యొక్క జిరాయితీ మెట్ట భూమి సర్వే నెం.138/6 నందు మొత్తం విస్తీర్ణం ఎ. 0.06 సెంట్లులోని తూర్పు వైపున డోర్ నెం. 1-1 దగ్గర విస్తీర్ణం ఎ. 0.03 సెంట్లు లేదా 151.19 చ॥గ॥లు లేదా 126.41 చ॥మీ॥లు స్థలంతో అందులోని RCC రూఫ్ రెసిడెన్షియల్ ఇల్లు కలదు. హద్దులు: తూర్పు: తెలుగుంట సుబ్బారావు గారి మిగిలిన భూమి, దక్షిణం: తెలుగుంట సూర్యనారాయణ గారికి చెందిన భూమి, పడమర: హక్కుదారుని యొక్క మిగిలిన స్థలం, ఉత్తరం: 10 అ॥ల వెడల్పు గల రోడ్డు.

బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన) : Account Number : LHFLVKLHFLVK711700009856
IFSC Code : HDFC0004011, Bank : HDFC Bank, Seethammadhara, VSP
Beneficiary Name : LIC HOUSING FINANCE LTD

రిజర్వు ధర : రూ. 54,00,000/- ధరావత్తు : రూ. 5,40,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

| | |
|---|---|
| ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ | https://bankeauctions.com |
| ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం | 09-11-2026, ఉ॥ 11:00 గం॥ల నుండి సా॥ 4:00 గం॥ల మధ్యన |
| ఆన్‌లైన్ టెండరు / బిడ్ సమర్పించుటకు చివరి తేది | 18-11-2026, సా॥ 04.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే) |
| ఇ-వేలం తేది మరియు సమయం | 19-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు |

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తి (SARFAESI, ACT 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించ వీలులేని", ప్రాతిపదిక మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం LIC హౌసింగ్ ఫైనాన్స్ లి., ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారిచే నిర్వహించబడును.
2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను మరియు https://www.bankeauctions.com వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడర్లు "M/s. C1 India Pvt Ltd" ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గురుగ్రాం-122003, హెల్ప్ లైన్ సపోర్ట్ టీమ్: 91-7191981124/25/26, శ్రీ ధరణి కృష్ణ, ఫోన్ నెం.99481 82222, ఇ-మెయిల్: andhra@c1india.com సంప్రదించగలరు.
3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగించబడును.
4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అనుమతి తీసుకుని పైన పేర్కొన్న ఆస్తులను తనిఖీ చేసుకోవచ్చు. మరిన్ని ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం : 94907 38398 & 93922 22077.

* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు కొరకు అధికారిక వెబ్‌సైట్ - https://online.lichousing.com/cauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. C1 India Pvt Ltd" వారి వెబ్‌సైట్ https://www.bankeauctions.com దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది: 09.10.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ఆగి ఉన్న ట్రాలీని ఢీకొన్న వ్యాన్

- ఒకరి మృతి.. ఇద్దరికి స్వల్ప గాయాలు

ప్రమాదంలో మృతి చెందిన నాగబాబు

ఎస్.రాయవరం: ఆగి ఉన్న ట్రాలీని వ్యాన్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ రమేష్ శుక్రవారం తెలిపిన వివరాలివి. ఓ వ్యాన్ అనకాపల్లి నుంచి ద్వారపూడి వెళ్తుండగా, అడ్డురోడ్డు వద్దకు చేరుకునేసరికి డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకున్నాడు. దీంతో రహదారిపై ఆగి ఉన్న ట్రాలీని వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న సిరిపురి శ్రీనివాస్, కోరనాల నాగబాబు క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. నాగబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని బయటకు తీసి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగబాబు మృతి చెందాడు. డ్రైవర్, శ్రీనివాస్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అత్తారింట్లో అనుమానాస్పద మృతి

**భార్య, అత్తింటి వేధింపులే కారణమని మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణ**

మృతుడు సతీష్ ఫైల్

సబ్బవరం: దేవరాపల్లికి చెందిన మొల్లి సతీష్(28) మండలంలోని గుల్లేపల్లిలో ఉన్న తన అత్తారింట్లో ఉరివేసుకున్న స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. భార్య, అత్తింటి వేధింపులే మృతికి కారణమని అతడి సోదరుడు వంశీ ఆరోపించారు. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మొల్లి సతీష్‌కు గుల్లేపల్లికి చెందిన జయశ్రీతో 2021లో వివాహమైంది. వీరికి శాన్విక(4), చేతన్(1) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలం దేవరాపల్లిలో నివసించిన దంపతులు అనంతరం గుల్లేపల్లికి మారారు. సతీష్ తన స్వగ్రామంలోని బంధువులు, స్నేహితుల వద్ద సుమారు రూ.40 లక్షలు అప్పుగా తీసుకుని, ఆ మొత్తాన్ని గుల్లేపల్లిలో స్థలం కొనుగోలుకు పెట్టుబడిగా పెట్టినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. అప్పులు ఇచ్చినవారు డబ్బులు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఇటీవల ఆ స్థలాన్ని సుమారు రూ.40 లక్షలకు విక్రయించినట్లు తెలిపారు. అయితే, ఆ డబ్బును అప్పులు తీర్చేందుకు ఇవ్వాలని సతీష్ కోరినా భార్య, అత్తింటివారు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ వ్యవహారంలో వారి నుంచి వేధింపులు ఎదుర్కొన్నాడని పేర్కొన్నారు. గతంలోనూ డబ్బుల విషయమై ఇరువర్గాల మధ్య వివాదాలు తలెత్తడంతో పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకుని, పంచాయితీలు నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సతీష్ ఉరివేసుకుని మృతి చెందినట్లు సమాచారం అందడంతో అతడి సోదరుడు వంశీ కుటుంబ సభ్యులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. సతీష్ మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై సబ్బవరం సీఐ జి.రామచంద్రరావు మాట్లాడుతూ.. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించామన్నారు. కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణల్లో వాస్తవాలు, మృతికి గల కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉందన్నారు.


సాక్షి క్లాసిఫైడ్స్

Education

**ఉచిత కంప్యూటర్ శిక్షణ**

■ అనుదీప్ ఫౌండేషన్ గోపాలపట్నం : కంప్యూటర్ శిక్షణతో పాటు, సాఫ్ట్ స్కిల్స్, AI టూల్స్‌లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. ఫోన్ : 62920 27843, 90835 49323 [V- 807644]

Real Estate

**HOUSE FOR SALE**

■ 5 BHK Villa for Sale, 350 Sq.Yds, G+2, West Facing @ Balayya Sastry Layout. Rs. 6.20 Cr. Ph : 95421 56666, 98660 71011 [V- 8410]

**PLOT FOR SALE**

■ 1944 Sq.Yds. South Facing Site for Sale @ Sy. No. 69, Tallavalasa Village, Bheemili (M), Anandapuram, VSP. Contact. : 90003 62044 [V- 3218]

www.sakshi.com

Services

**CHANGE OF NAME**

■ I, HEMALATHA PRUDHVI W/o P H Govindan residing at F.No. 207, Block-3, Vaishaki Sankalp, Srinivasa Nagar, Madhurawada, Vizag-48 shall henceforth be known as HEMALATHA PENATI [HA-9760]

**GOLD LOANS**

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 16008]

Wanted

■ ప్రముఖ కాలేజి నందు GNM కోర్సు నందు ఉచిత అడ్మిషన్స్ జరుగుతున్నవి. కాంటాక్ట్ నెంబర్స్ ✆ 8885999144, 8885999166 [G-779372]

**సాక్షి క్లాసిఫైడ్స్**

లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16.

విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా + అల్లూరి జిల్లా : నాలుగు లైన్లు రూ. 525/- అదనపు లైను రూ. 100/- + 5% జి.ఎస్.టి. అదనం.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

| | |
|---|---|
| అనకాపల్లి | : 9010546644 |
| యలమంచిలి | : 9951602901 |
| చోడవరం | : 9010210265 |
| నర్సీపట్నం | : 9010234557 |
| పాడేరు | : 9010973030 |

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.